ఆ ప్రజ్వరిల్లుతూవున్న కొలిమిమ్మీదికి పడిపోయింది. కొలిమి చల్లారి పోయింది. నిజంగా బూసెమ్మయొక్క కన్నీళ్ళుపడి కొలిం చల్లారిపోయింది.

ప్రజలు గబగబావచ్చి బూసెమ్మను ఇవతలకు లాగి బ్రతికించగలిగేరుగాని రామయ్యా అన్న ఆ కమ్మరి పనివాణ్ణి, ఆ శతవృద్ధుని, బ్రతికించ లేక పోయినారు.

తరువాత ఆ హత్యనుగురించి " కేసు " అయి "ఆకేసు" "కమిట్టై" విచారణ అయిందో లేదో మనకు తెలియదుగాని మనకు తెలిసిన సంగతిఇది. ఆ హంతకుని మొగం బూసెమ్మ మళ్ళీ చూడలేదుట.

చీకటిపడ్డప్పుడల్లా తాతయొక్క కొలిం కాంతి కళ్ళకట్టి నట్టై కళ్ళు మూసికొని " అదేంకాంతి ? " అనీదట.

.... .... .... .... ....

# నిరుద్యోగంలో గూడా ఇన్నిదారులున్నాయా!

" సిటీబస్ " రావడం ఆలస్యం అయింది. ఆలస్యం అయింది, అనేకంటె అసలు నేనక్కడ కూర్చున్నంతసేపూ అని అంటే నిజమేమో ? నేనోగంట దానికోసం కాసుకూర్చున్నాను. కాని రాలేదు. దేనికోసం ? తమరు ఇక్కడకూర్చునివున్నారు " అని ఎవరైనా ప్రశ్నిస్తేమాత్రం తమకోసమేనండీ ! " అని కబుర్లు చెబుతూ కాలక్షేపం చేసేసాను ఆ గంటాను—నా మూరేండ్ల జీవితంలోనూ ఒకగంట గడచిపోయినది కదా ఇతరులతో కబుర్లు చెబుతూ నని సంతోషించాను. వేళ అది సాయంకాలం 3-30

ఆదివారం తారీఖు 10-10-53 కాని ఎక్కడా ఏ దినచర్య పుస్తకం లోను వ్రాసియుండలేదు. ఏమీఅంటే అవో పెద్దపనికాదు. గొప్పసాహసంకాదు. ఇతరులు తెలుసుకోదగ్గ వింతవార్తకాదు.

మఱి ఎందుకు ఈ లిఖింపుఅంటే నాలాగేకాలం గడవని వాళ్లు వుంటే చదువుకోడానికి.—అక్కడో బిస్కట్లు షాపు వుంది. బిస్కట్లుషాపు అనేకంటె రొట్టెల దుకాణం అంటే సరిగా నచ్చవచ్చు. ఆదివారమైనా రొట్టెల దుకాణాలు మందుల దుకాణాలు తీర్చివుంటాయి ఏ వూళ్లోనూ, అని అనుకుంటారు. రొట్టె పత్యానికి, మందు రోగానికి తప్పకుండా అమేషా అమ్మ బడాలి కనుక వాటికి ముప్పొద్దూపనే. ఎన్నడూ సెలవులేదు. మఱి ఎదురుగుండా పాతదిరిసెనచెట్టు, వరదకూ్కడా పడి పోనిది, క్రిందిగ్రేపైనా చూపనిది. పైనిపువ్వులన్నా కాపరచింది, అంతలోతూ అంతఎత్తూవున్న చెట్టు అది ! పురపాలక సంఘం వారు ఎంచేతో దాన్ని కొట్టించలేదు. పక్కనకొట్టువాళ్లు నీడకుంచి వేయినున్నారో అసలు గొడ్డలికి తెగిందోకాదో ? ఏమైతేం బాగా వృద్ధాప్యంవచ్చి వేడుకలు వింతలు అన్నీ చూచిన వృక్షముఅది. దానిక్రింద కూర్చున్నాను ఒక బల్లవుంటే "—

మార్గాన్నే చూస్తానుగదా—" మేటనీ " లకు వెళ్ళేవాళ్లు, సనాయిమేళగాళ్లు, అఱచేవాళ్ళు, అడుక్కునేవాళ్లు, అటూ ఇటూ ఊరికే నడిచేవాళ్ళే మఱిన్ని రిక్షాలు, లారీలు, నాకుపకరించనివి, నేను ఉపయోగించాలని అనుకోనివి, ఎన్నో వస్తూపోతూ వున్నాయి. మఱిన్ని పొదిలేకుండా మంగలి, మూటలేకుండా చాకలి, కనబడ్డారు. " వొదినా ! " అంటే " ఏంబావా ! " అనే సంభాషణ వినబడ్డది. అదేమిటి ఇదేమిటి, జగత్తంతా విశ్రాంతిమయంగా తోస్తూ విడుమరలేని కృషిగా దట్టింది.

"ఏమండీ! ఇలా ఇంతమందికి ఏదో ఒకటి పనివుండే! మీకూ నాకూ లేదేం." అన్నట్లు ఒకవ్యక్తివచ్చి, నా కడకువచ్చి కూర్చున్నాడు.

"ఏమండీ! తమరూ సిటీబస్సుకోసమేనా?" అన్నాను. దానితో నేనేదో పనిమీద కూర్చున్నానుగాని ఊరికే కూర్చో లేదనుకొని ఆవలివ్యక్తి నన్ను కబుర్లలోకి దింపేడు. నాకు కబుర్లుకూడా చెప్పాలని లేదు ఆగడియప్పుడు అంత సోమారి తనం బలిసిపోయింది.

"ఏమండీ! లోకం అంతా unemployment మయంగా వుందేమండీ?" అని అన్నాడు. ఆ ఇంగ్లీషుమాటకు తెనుగు అర్థం "నిరుద్యోగం" అని అనుకొని "తమకేమీ ఉద్యోగం లేదూ?" అన్నాను. "నామాటకాదు లేండి! లోకం మాట" అన్నాడు. "లోకం ఎప్పుడూ ఆలాగేవుంటుంది! మీకుందిగదా వుద్యోగం!" అన్నాను. "ఏం? మీకు లేదా?" అన్నాడు. "నా మాటకేంలేండి!" అని లేచాను. "ఏం చేస్తున్నారు?" అన్నాడు ఆవలివ్యక్తి. "ఏమీలేదు! వెళ్ళిపోవడానికి! మఱి సిటీబస్సు రాదనుకుంటాను" అన్నాను. "అయితే నేనూ వెళ్ళి పోతాను. నేనూ దానికోసమే యిందాకా చూచింది" అన్నా డతడు. అతని దారిని అతడు నా దారిని నేను విడిపడ్డాం!

"విడుతూ అనుకొన్నాను "నిరుద్యోగంలోకూడ ఇన్ని దారులున్నాయూ?" అని.

.... .... .... .... ....